నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12




భవానీపేటలో బీఆర్‌ఎస్ ప్రచారానికి బోనాలతో తరలివచ్చిన మహిళలు

## కామారెడ్డి బరిలో సారు..
# ఊరూరా జన హోరు

- కేసీఆర్‌కు వెల్లువెత్తుతున్న ప్రజా మద్దతు
- బీఆర్‌ఎస్ సభలకు పోటెత్తుతున్న జనాలు
- గులాబీ గూటికి భారీగా చేరికలు
- కామారెడ్డిలో బీఆర్‌ఎస్‌దే గెలుపు
- రోడ్‌షోలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


వివరాలు 2లో


ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్

- రైతుబంధు విషయంలో పీసీసీ చీఫ్ తొండాట
- భూ యజమాని లేదా కౌలురైతు.. ఎవరికో ఒక్కరికే ఇస్తారట
- ఇప్పటిదాకా అందరికీ ఇస్తామన్న రేవంతం
- ఇప్పుడేమో మాట మార్చిన వైనం
- మండిపడుతున్న అన్నదాతలు





# కల్లబొల్లి కాంగ్రెస్


లోపలి పేజీల్లో..


**రైతులంటే సహజంగానే** కాంగ్రెస్‌కు ఇష్టముండదు. అన్నదాతకు అండగా ఉండాలన్న ఆలోచనే ఉండదు. అలాంటిది ఎన్నికల ముందు కర్షకులపై ఎన్నో హామీలు గుప్పించింది. రైతుబంధు అందరికీ ఇస్తామని, భూ యజమానులతో పాటు కౌలురైతులకు కూడా పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించింది. కానీ ఎన్నికలు జరుగక ముందే ఆ పార్టీ మాట మార్చేసింది. భూ యజమాని లేదా కౌలురైతుల్లో ఎవరికో ఒక్కరికే రైతుబంధు ఇస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించడం హస్తం పార్టీ నైజాన్ని మరోసారి కళ్లకు కట్టింది. ఇన్నాళ్లు అన్నదాతలను మభ్యపెట్టేందుకు యత్నించిన కాంగ్రెస్.. ఇప్పుడు తన రైతు వ్యతిరేక ధోరణిని బయటపెట్టింది. ఇప్పటికే మూడు గంటల కరెంట్, ధరణి ఎత్తివేత, రైతుబంధు వృథా అని పిచ్చి వ్యాఖ్యలు చేసి రైతుల ముందు పరువు తీసుకుంది. తాజాగా ఎవరో ఒక్కరికే రైతుబంధు ఇస్తామన్న రేవంతం వ్యాఖ్యలపై కర్షకులు మండిపడుతున్నారు. ఎన్నికలకు ముందే మాట మార్చిన పీసీసీ చీఫ్.. రేపు అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను కూడా ఇలాగే అటకెక్కిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌ను నమ్మేది లేదు.. కడుపులో పెట్టి చూసుకుంటున్న కేసీఆర్‌ను ఇడిసేది లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

– కామారెడ్డి/ భిక్కనూర్/రాజంపేట్, నవంబర్ 26

రాహుల్‌గాంధీ మాట్లాడుతుండగా లేచి వెళ్లిపోతున్న జనాలు



# రాహుల్ సభ వెలవెల

- కామారెడ్డిలో కాంగ్రెస్‌కు మరోసారి షాక్
- పదిరోజుల్లోనే రెండో సభ.. పట్టించుకోని ప్రజలు
- చప్పగా సాగిన రాహుల్ ప్రసంగం
- ఆయన మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన జనం


12


**కామారెడ్డిలో** కాంగ్రెస్ పార్టీ ఫ్లాప్ షో కంటిన్యూ అవుతున్నది. పది రోజుల క్రితం నిర్వహించిన బహిరంగ సభ అట్టర్ ఫ్లాప్ కాగా, తాజాగా రాహుల్‌గాంధీ సభ కూడా జనం లేక వెల వెలబోయింది. రణభేరి పేరిట నిర్వహించిన సభకు జనం అంతంత మాత్రంగానే వచ్చారు. పైగా అగ్రనేత రాహుల్ మాట్లాడుతుండగానే వారంతా లేచి వెనుదిరగ డంతో హస్తం నేతలు కంగుతిన్నారు.

– కామారెడ్డి, నవంబర్ 26



# కారు గుర్తుకే ఓటేయండి

- కాంగ్రెస్‌ను ఓడించండి
- మాజీ ఎమ్మెల్యే గంగారాం
- బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించిన సౌదాగర్


12